విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 2 సెప్టెంబరు 2025 8 పేజీలు

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ రాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 297 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు.జిల్లా కలెక్టర్ వారితో పాటు ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు,

2లో

గంగిరెడ్డుల కాలనీవాసులకు..

ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

- భూకబ్జాదారుల నుండి రక్షణ కల్పించాలి
- నిరుపేదల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం కొనసాగిస్తాం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి రూరల్ ఓటేరు గంగిరెడ్డుల కాలనీలో 23 సంవత్సరాలుగా నివాసమున్న నిరుపేదలకు తక్షణమే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలతో రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ .రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి రూరల్ ఓటేరు గ్రామం గంగిరెడ్డుల కాలనీలో 23 సంవత్సరాలుగా 50 కుటుంబాలకు పైగా ప్రభుత్వ భూమిలో జీవనం సాగిస్తున్నారని, నివాసమున్న వారందరికీ ఓటర్ కార్డులు ,రేషన్ కార్డులు, ఆధార్, పింఛన్లు, బ్యాంక్ అకౌంట్స్, మహిళా గ్రూపులు, కార్పొరేషన్ లోన్లు అన్ని గంగిరెడ్డుల కాలనీ పేరుతోనే 20 సంవత్సరాలుగా ఉన్నాయని, అయినా వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ పంచాయతీ అధికారులు మీటర్ల కోసం ఎన్వోసీలు ఇచ్చిన

2లో

చెత్తనుండి సంపద.. ఉత్తిదే

- చెత్త సేకరణ కేంద్రాలు వెలవెల
- ప్రభుత్వ లక్ష్యానికి దూరంగా నిర్వహణ
- ఫోటో ఫోజులకే పరిమితమవుతున్న అధికారులు
- పూర్తి స్థాయిలో అమలు కాని ఇంటింటి చెత్త సేకరణ
- శిథిలావస్థలో యంత్రాలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం:

చెత్త నుంచి సంపద తయారీ అనే ప్రభుత్వ లక్ష్యం క్షేత్ర స్థాయి అమలు లో లేదని చెప్పొచ్చు. ఇంటింటా చెత్త సేకరణ పూర్తి స్థాయిలో జరగడం లేదు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఫోటో ఫోజులకే పరిమిత మవుతున్నారనే విమర్శలు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. చిత్తూరు జిల్లాలో మొత్తం 696 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కాగా 605 చెత్త నుండి సంపద కేంద్రాలు (ఎస్డబ్ల్యూపిసి) లు ఉన్నాయి. ఈ కేంద్రాలు గత ప్రభుత్వ హయాంలో నిర్మించినప్పటికీ వాటి నిర్వహణ, లక్ష్యం పూర్తిగా విస్మరించింది. దీంతో చెత్త సేకరణ కేంద్రాలన్నీ చెత్త సేకరణ లేక వెలవెలబోయిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి చంద్రబాబు చెత్తనుండి సంపద సృష్టించడానికి తగుచర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయిలో అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో ఇంటింటి చెత్త సేకరణ పేరుతో ప్రధాన కేంద్రాల వద్ద మాత్రం హరితరాయబారులతో అధికారులు ఫోటోలు దిగి

2లో

యూరియా కష్టాలు

- యూరియా కోసం ఎగబడ్డ రైతులు..
- తోపులాటలో పలువురు రైతులకు గాయాలు
- అవసరం మేరకు యూరియా పంపిణీ చేయాలని రైతులు వినతి

2లో

స్వర్ణముఖి ప్రక్షాళనకు..

రంగం సిద్ధం

తుమ్మలగుంట స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు 40 కోట్ల వృథా

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆపరేషన్ స్వర్ణ పేరుతో స్వర్ణముఖి నది ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సోమవారం తిరుపతి తుడా ఛైర్మన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. పవిత్ర స్వర్ణముఖి నది

2లో

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

(మొదటి పేజీ తరువాయి) డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికా రులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినపుడే అధికారుల పైవిశ్వా సం కలుగుతుందన్నారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదా రులు సమస్యలను జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్లకు అంద జేశారు.ఈకార్యక్ర మంలో వివిధశాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఉత్తుత్తిదే

(మొదటి పేజీ తరువాయి) తమ వనెపోయిందన్న చందంగా వెళ్తున్న పరిస్థితులు చాలా చోట్ల ఉన్నాయి. నిజానికీ చాలా గ్రామాల్లో ఇంటింట చెత్త సేకరణ అంటే ఎరుగని రీతిలో నిర్వహణ జరుగుతోంది. దీంతో గ్రామాల్లో చెత్త సేకరణ చేసి పరిశు భ్రమైన గ్రామాలుగా తీర్చి దిద్ది గ్రామాల్లో రోగాలు అరికట్టే ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పడుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉదాహరణకు వెదురుకుప్పం మండలంలో 25 గ్రామ పంచాయతీ లు ఉన్న క్రమంలో 20 ఎస్డబ్ల్యుపిసి కేంద్రాలు ఉన్నాయి. ప్రధానంగా పచ్చికాపల్లం, వెదురుకుప్పం మండల కేంద్రాల్లో భారీగా చెత్త సేకరణ జరిగినా చెత్త సేకరణ కేంద్రాల కు చెత్త తరలించకుండా వేరే ప్రాంతాల్లో డంప్ లకు తరలించి నిప్పు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. మిగతా గ్రామాల్లో తూతుమంత్రంగా చెత్తసేకరణ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిజానికి కొన్ని గ్రామాల్లో చెత్తసేకరణ పూర్తిస్థాయిలో జరగడం లేదు. జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ కు వచ్చినా పూర్తిస్థాయిలో ప్రభుత్వ లక్ష్యం అమలు కావడం లేదనేది గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్య పరిస్థితులు అద్దంపడుతున్నాయి. ఈ నేపథ్యంలో వెదురుకుప్పం మండల కేంద్రం లో ఉన్న చెత్త సేకరణ కేంద్రం లో చెత్త వేరుచేసి సంపద తయారీ యంత్రం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సంవత్సరాలు గడిచినా వాడుకలోకి తీసుకు రాకపోగా ఆ యంత్రానికి అమర్చిన మోటర్ యంత్రాలు మాయం చేసారని స్థానికులు చెప్పారు. లక్షలు ఖర్చు చేసి యంత్రాలు ఏర్పాటు చేసినా వాడుకలోకి రాకపోవడం నిర్లక్ష్యంకు నిదర్శనంగా భావిస్తున్నారు. జిల్లాలో మరికొన్ని మండలాల్లో చెత్త నుండి సంపద పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని అక్కడి పరిస్థితులు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వ లక్ష్యం క్షేత్ర స్థాయిలో అమలుచేస్తే చెత్త నుండి సంపదతో పాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్య వాతావరణం ఏర్పడే పరిస్థితులు వస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశానికి సంబంధించి డివిఆర్సీ జిల్లా కో ఆర్డినేటర్ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 270 కేంద్రాల నుంచి చెత్త నుండి సంపద తయారీ చర్యలు జరుగుతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. యంత్రాలు వాడుకలో లేవని మా దృష్టికి వచ్చిందని అన్నారు. అక్టోబర్ 2వ తేదీ కల్లా పూర్తిస్థాయిలో ఇంటింటా చెత్త సేకరించి ఎస్డబ్ల్యుపిసి కేంద్రాల ద్వారా చెత్తనుంచి సంపద సృష్టించే చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) విద్యుత్ అధికారులు మాత్రం కరెంటు మీటర్ల బిగించలేదని వాపోయారు, ప్రభుత్వ భూమిలో నివాసమున్న గృహాలకి ఇంటి పట్టాల మంజూరు చేయాలని 20 సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నామే తప్ప నిరుపేదలకు ఏమనే మాత్రం న్యాయం చేయలేదన్నారు. తిరుపతి పరిసర ప్రాంతాలలో భూములకు అధిక రేట్ల పెరగడంతో భూకబ్జాదారుల పెరిగిపోయారని, గంగిరెడ్డుల కాలనీ నివాసమున్న ప్రభుత్వ భూమికి కొంతమంది దొంగ పట్టాలు తయారు చేయించుకొని అక్కడ నివాసం ఉన్న పేద ప్రజలను తరిమికొట్టే పద్ధతిలో భూకబ్జా దారులు రౌడీలను తీసుకువచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు మేము చేయమని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారు అనుసరించిన విధానాల్లోనే పనిచేస్తున్నారని వాపోయారు. కూటమి ప్రభుత్వం 12 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో నివాసం ఉన్న వారందరికీ ప్రభుత్వ జీవో నెంబర్ 30 ప్రకారం ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని చెప్పారా తప్ప ఆచరణకు నోచుకోలేదని అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పేదల ప్రభుత్వం అని వట్టి మాటలు పలుకుతున్నారు గాని పేద ప్రజల సమస్యలు పట్టించుకోలేదని వాపోయారు. రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులకు కొమ్ము కాయకుండా నిరుపేదలైన గంగిరెడ్డుల కాలనీ వాసులకి అండగా ఉండాలని వారికి తక్షణమే ప్రభుత్వ జీవో 30 ప్రకారం ఇంటి పట్టాల మంజూరు చేయాలని, రౌడీల నుండి వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలైన గంగిరెడ్డుల కాలనీ వాసుల సమస్యల పరిష్కారం చేసేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, సహాయ కార్యదర్శి బండి చలపతి, నగర కార్యవర్గ సభ్యులు, ఎన్. శివ, కే.వై. రాజా, పద్మనాభ రెడ్డి, ఎన్.డి.రవి, ఉదయ్ కుమార్, జింక నాగరాజు ,రత్నమ్మ ,మంజులమ్మ, మహేంద్ర, బలరాం పార్టీ నాయకులు రామచంద్రయ్య, కాలయ్య, నాగభూషణం, విక్రమ్, పూర్ణ, విజయమ్మ, కృష్ణ, ప్రమీల, చంగల్ రాయలు, కాలనీవాసులు అంకయ్య, సుబ్బరాయుడు, చెంచమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కష్టాలు

విశాలాంధ్ర-పుంగనూరు: మండల పరిధిలో వరి పంట అధిక మొత్తంలో రైతన్నలు వేయడంతో యూరియా కొరత ఏర్పడింది. సోమ వారం దుకాణాలలో యూరియా పంపిణీ చేస్తుండటంతో యూరియా కోసం రైతన్నలు అధిక మొత్తంలో ఒకసారిగా యూరియా దుకాణాల వద్దకు తరలి రావడం జరిగింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగి అనేకమంది రైతన్నలు కిందపడి గాయాలు కావడం జరిగింది. యూరియా కొరతవల్లే ఈ సంఘటన జరిగిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరం మేరకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయకపోవడం వల్ల పంటలు సైతం పండించలేకపోతున్నామని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి రైతులకు అవసరం మేరకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక జిఓ. జారీ చేసిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో నదీ తీరాలపై విస్తృత స్థాయిలో ఆక్రమణలు జరిగాయని ఆయన తీవ్రంగా విమర్శిం చారు. వంకలు, చెరువులు కబ్జా చేసి విక్రయించారని, నది బఫర్ జోన్ ను పట్టించుకోకుండా నిర్మాణాలు జరిగాయని ఆరోపించారు. అక్రమ కట్టడాలు, కబ్జాలను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఇందుకోసం హైడ్రా తరహా బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బఫర్ జోన్‌లో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. తుడాలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తై నివేదిక ప్రభుత్వానికి పంపినట్లు వెల్లడించారు. మద్యం స్కాంలో తుడా వాహనాలను వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. గత వైసిపి ప్రభుత్వం తుడాను దెబ్బతీసిందని ఒక్క పైసా నిధులు కూడా మిగలలేద న్నారు. అయిన ప్పటికీ తుడా భూములను వినియోగించి నిధులు సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నా మని దివాకర్ రెడ్డి అన్నారు. 40 కోట్లతో నిర్మించిన తుమ్మలగుంట స్పోర్ట్స్ కాంప్లెక్స్ వృథా అయ్యిందని విమర్శించారు. తుడా నిధులు 270 కోట్లు ఎంపీడీవో ఖాతాలకు మళ్లించారని ఆరోపించారు. బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో అనేక సంస్కరణలు చేపట్టామని, శెట్టిపల్లి భూముల సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని, ఫ్లాట్స్ ఓనర్లు, రైతులకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఎ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ పరిష్కరిస్తున్నామని, శ్రీకాళహస్తిలో విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. తుడా టవర్స్ పనులు వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని, సూరప్పాకాశం ప్లాట్లను తగ్గింపు ధరలతో వేలం ద్వారా విక్రయిస్తున్నామని వెల్లడించారు.తుడా అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. వారి ప్రోత్సాహంతో తుడాను మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

తిరుమనపల్లి యూత్‌కు అభినందనలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పుదీపట్ల పంచాయతీ తిరుమ నపల్లి గ్రామంలో దాదాపు పది సంవత్సరాలుగా గ్రామంలో వినాయక చవితి దేవుని ఊరేగింపు గంగ జాతరలు దైవకార్యాలు ఏదైనా చేయాలంటే తిరునపల్లి యూత్ అసోసినివారు ముందుండి నడిపించుట ఆనవాయితీ. ఈ క్రమంలోని వినాయక చవితి అత్యంత వైభవంగా 60 వేల రూపాయలు తో ఉచిత అన్నదానంగ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ క్రమంలోని వినాయకుని లడ్డూ కూడా ఒక లక్ష 25 వేలు వేలంపాట ద్వారా ఎం తేజ్ ప్రకాష్ రెడ్డి లడ్డు వేలంపాడి గ్రామ ప్రజలకు అందరికీ పంచిపెట్టారు గ్రామంలో పేద విద్యార్థులకు బట్టలు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు తదితర అవసరమైన వస్తువులను సమకూర్చటంలో యూత్ ముందంజగా ఉంటు ంది. ఏ పార్టీ ఏ రాజకీయం లేకుండా గ్రామంలో యువకులు అందరూ కలుసుకొని కార్యక్రమాలు చేస్తుంటారు. ఎం చెంగారెడ్డి ఏం బాబు రెడ్డి ఈ.శ్రీనివాసులు రెడ్డి ఈ.విశ్వనాథ్ రెడ్డి ఈ.ప్రభాకర్ రెడ్డి ఎం.పరమేశ్వర్ రెడ్డి ఈ.రంజిత్ ఎస్.శ్రీకాంత్ రెడ్డి ఈ.కుమార్ ఈ.భరత్ ఈ.నిరంజన్ రెడ్డి చరణ్ ఎం.శీను, విష్ణు, దీపక్, తేజ, రాజు, మోహన్, జగదీష్,ఈ .ఇంద్రసేనారెడ్డి,రమేష్,ఎం.తేజ, మునికృష్ణ జ్యోతి పాల్గొన్నారు.

"బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదు"

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో అన్ని పంచాయితీ కేంద్రాలలో బహిరంగంగానే మద్యం సేవిస్తున్నారు. బహిరంగ ప్రదే శాలలో మద్యం సేవించరాదని తెలిసినా కూడా బార్ అండ్ రెస్టారెంట్లను తలపించే విధంగా హోటల్ లను నిర్మించుకొని తమ వ్యాపారాలను సాగిస్తున్నారు. వైన్ షాపులు ఉన్నటువంటి పరిసర ప్రాంత ప్రదేశాలలో ఈ తంతు జరుగుతున్నది. పొరుగు రాష్ట్రాలలో బార్ అండ్ రెస్టారెంట్లకు పర్మిషన్ కావాలంటే కోట్ల రూపాయలు డిపాజిట్లు చేయవలసి ఉన్నది.మన రాష్ట్రంలో మాత్రం ఉచితంగానే రెస్టారెంట్లు ఎక్కడపడితే అక్కడ సస్యశ్యామలంగా ఏర్పడుతున్నాయి. మద్యం దుకాణాలలో రోజుకు 12 గంటలు మద్యం దొరికితే దాబాలలో 24 గంటలు మద్యం దొరుకు తున్నది. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం వారు త్రాగడానికి రూములను అనుమతి ఇవ్వడానికి ప్రయత్నించగా స్పందన రాలేదు,దీనికి ప్రధాన కారణం ప్రతిచోట ఇటువంటి షాపులు ఉండడమే అని తెలుస్తున్నది. అడపాదడపా చెట్ల కింద, గుట్ల కింద మద్యం సేవించడానికి వెళ్లినట్లయితే వారి మీద అజమాయిషి పెరుగుతున్నదే గాని పబ్లిక్ ప్రదేశాలలో దాబాలు ఏర్పాటు చేసుకొని సకల సౌకర్యాలు కల్పించి పాశ్చాత్య పోకడలను ప్రోత్సహిస్తుంటే సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు ప్రవర్తిస్తున్నారని అటువైపుగా వెళ్లే పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడాన్ని నిషేధించాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

దుర్గసముద్రంలో దళితులపై

అగ్రకులస్తుల దాడి...

- ఐదు ఇళ్లు ధ్వంసం, ఆరుగురికి రక్తగాయాలు

- పోలీసుల అదుపులో ఏడుగురు నిందితులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామంలో నివాసముంటున్న దళితవాడ వాసులపైకి అదే గ్రామానికి చెందిన బలిజ కులస్తులు కర్రలు, ఇనుప చువ్వలు చేతబట్టుకుని మెరుపు దాడి చేశారు. దీనంతటికీ కారణం ఆదివారం అర్ధరాత్రి వినాయక నిమజ్జనం చోట బలిజలకు, దళితులకు చిన్నపాటి గొడవ జరగడమేనని గ్రామస్తులు చెబుతున్నారు. దళితులు, బలిజ కులస్తుల మధ్య దూరం పెరగకుండా చేయడానికి గ్రామపెద్దలు ఏకమై గాజుల రవికి చెందిన మామిడి తోటలో సోమవారం ఉదయం పంచాయతీ పెట్టుకున్నారు. ఆ పంచాయతీలో రెండు వర్గాల వారు ఏ మాత్రం తగ్గకుండా వాదోపవాదనలు చేసుకోవడంతో గ్రామపెద్దలు మరోసారి మాట్లాడుకుందామని చెప్పి పంపిం చేశారు. గ్రామ పెద్దల మాటలకు కట్టుబడి దళితులు అందరూ దళితవాడకు చేరుకున్న కొద్ది సేపటికే బలిజ కులాలకు చెందిన వారంతా ఏకమై తిరుపతి నగరం నుంచి కొంత మంది అల్లరి మూకలను గ్రామానికి పిలిపించుకుని మూకుమ్మడిగా దాడులకు తెగబడ్డారు. గ్రామ పెద్దల పంచాయతీ నుంచి ఇంటికి వచ్చిన పది నిమిషాల్లో మెరుపుదాడులు చేయడం పట్ల దళితులు అందరూ ఏకమై ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రాళ్లు, కర్రలు, రాడ్లుతో విచక్షణ రహితంగా కొట్టడంతో దళితవాడకు చెందిన ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దళితవాడ నుంచి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు తమ సిబ్బందితో ఆ గ్రామానికి చేరుకుని అల్లరిమూ కలను చెదరగొట్టారు. పోలీసుల రాకతో బయటి వ్యక్తులు పారిపోగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దళితవాడలో చోటు చేసుకున్న గొడవలపై చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ ఘటనా స్థలికి చేరుకుని గాయపడిన వారిని గ్రామంలోనే ఒక్కొక్కరిగా విచారణ జరిపి వారి నుంచి స్టేట్‌మెంట్‌లు తీసుకున్నారు. అనంతరం గ్రామంలో గొడవలు కొనసాగకుండా చూడాలని సీఐ చిన్న గోవిందుకు సూచించారు. ఇదే విషయంపై తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తమ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామంలోకి కొత్త వ్యక్తులు రాకుండా చూడాలని, పరిస్థితి చేయి దాటకుండా అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ పికెటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు సీఐ చిన్నగోవిందు తెలిపారు. 7 రోజుల పాటు నిరంతరాయంగా పోలీసులు ఆ గ్రామంలో వుండేలా చర్యలు తీసుకుం టున్నామని వివరించారు. దళితవాడపై జరిగిన మెరుపుదాడిలో తీవ్రంగా గాయపడిన వారిలో ఉపసర్పంచ్ చిరంజీవి, విజయకుమార్, రాజమోహన్, మహేష్, రాజ్‌కుమార్, చుక్కమ్మలు వున్నారు. అలాగే బందెల గోపి, నగరం దొరస్వామి, నగరం సురేష్, వరలక్ష్మి, మద్దూరు అశోక్‌లకు చెందిన ఇళ్లు, ఆటోలను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశారు.

అర్హులందరికీ సామాజిక భద్రత పింఛన్లు

- ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అర్హులందరికీ సామాజిక భద్రత పింఛన్లు అందచేస్తామని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరిలో సోమవారం ఆయన సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల హామీ మేరకు పింఛను రూ.4వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అర్హులైన వారికి పింఛన్లు రద్దు చేశారని వైసీపీ వారు ఇటీవల తప్పుడు ప్రచారం చేస్తున్నారని... ఇందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అర్హులైన వారికి ఎవరికీ పింఛను రద్దు చేయబోయమన్నారు. వైసీపీ వారు చేస్తున్న తప్పుడు ప్రచారం ఎవరూ నమ్మవద్దని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచించారు. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇక్కడే రైతులకు జీలగలు, నవరత్నాలు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యనాయుడు, కామేష్ యాదవ్, అక్షింతల కృష్ణయాదవ్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ధ్యేయం

– టిడిపి అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారిరెడ్డి గురవారెడ్డి అన్నారు. ఏర్పేడు మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నాయకుల అధికారులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు వితంతువులు వికలాంగులకు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు పెద్ద ఎత్తున పెన్షన్లను పంపిణీ చేస్తూ రాష్ట్రంలో సుమారు 64 లక్షల మందికి నెలకి 2,700 కోట్లు పైచిలుకు పెన్షన్ల కొరకే సంవత్సరానికి 35 వేల కోట్లను ఖర్చుపెట్టి ఏకైక సంక్షేమ ప్రభుత్వం కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైసిపికి చెందిన సోషల్ మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కొందరు పింఛన్లను రద్దు చేస్తున్నారని ఒక అబద్ధపు ప్రచారాన్ని చేస్తూ పింఛనుదారుల్లో అభద్రతాభావానికి గురిచేయడంసరికాదన్నారు. అర్హుఅలైన ప్రతి ఒక్కరికి పింఛను అందుతుందన్నారు. ఈ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు యూనిట్ ఇంచార్జ్ శివాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ శివ శంకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, ఏర్పేడు బూత్ కమిటీ అధ్యక్షులు నిరంజన్, పార్టీ నాయకులు శ్రీనివాసులు యాదవ్, శంకర్‌రెడ్డి, భక్తిరెడ్డి, రాజా, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్‌లు పెంచిన ఘనత చంద్రబాబుదే

విశాలాంధ్ర - గూడూరు: పింఛన్‌లు పెంచిన ఘనత చంద్రబాబు దే నని చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కోటిగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందు తున్నారు అని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీటీడీ ఉద్యోగి మృతి

విశాలాంధ్ర - ఏర్పేడు: రోడ్డు ప్రమాదంలోని మండలం రాజులకండ్రిగకు చెందిన టీటీడీ ఉద్యోగి మునీంద్రబాబు మృతి చెందారు. పోలీసుల తెలిపిన కథనం మేరకు రాజులకండ్రిగకు చెందిన మునీంద్రబాబు టీటీడీలో విద్యుత్ విభాగంలో ఉద్యోగిగా పనిచేస్తుంటాడు. విధుల్లో భాగంగా సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా టీసీఎల్ పరిశ్రమ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబొయి అదుపు తప్పి కింద పడ్డాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకునన మృతుని బంధువులు, సర్పంచ్ కడివెళ్ల చెంగలరాజు ఏర్పేడు సీఐ శ్రీకాంత్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీకి తలరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తాం

విశాలాంధ్ర - రామచంద్రాపురం: అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజే స్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేపకుప్పం పంచాయతీ కూనేపల్లి ఏఎడ బ్ల్యాలో ఇంటింటా పింఛన్ల కార్యక్రమం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు కూడా అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు పొంది బోగస్ పింఛన్లను పొందడంతో ప్రభుత్వం విచారణ చేసి అనర్హులను గుర్తించిందన్నారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి ఒక్క పింఛను కూడా తొలగించకుండా అందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తున్నదని లబ్ధిదారులకు గుర్తు చేశారు. సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారాన్ని నమ్మొద్దు అని ప్రజలకు సూచించారు. టిడిపి అధికార ప్రతినిధి చిన్న బాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెలా ఒకటో తారీకున లబ్ధిదా రులకు ప్రభుత్వ అధికారులచే ఇంటి వద్దనే అధికారులు పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఏపిఎం గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట ప్రసాద్, గిరి, మాజీ సర్పంచ్ రామభద్ర, సుబ్రహ్మణ్యం, దొరస్వామి, గంగయ్య, నీలవర్ణం, చిన్న స్వామి రెడ్డి, కృష్ణారెడ్డి, గోపీ, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణేశ హెూమం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వినాయక చవితిని పురస్కరించుకుని భేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ వద్ద సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వైభవంగా హెూమ పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు హాజరయ్యారు. ప్రతి యేటా భేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమను ఏర్పాటు చేయడం అనవాయితీ. అందులోభాగంగా ఈ యేడు హంస గణపతి ప్రతిమను ఏర్పాటు చేశారు. సోమవారం విశేష గణపతి, నవగ్రహ హెూమపూజలు జరిగాయి. ఈ పూజలకు ఎమ్మెల్యే బొజ్జల సుదీర్‌టరడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు వేర్వేరుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కోలా ఆనంద్ వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేప ట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంచ య్యానాయుడు, రావిల్ల మునిరాజా నాయుడు, నాగ మల్లి దుర్గాప్రసాద్, నెమళూరు బుజ్జి, బీజేపీ నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, డిల్లీ బాబు,జనసేననాయకులు కొట్టే సాయి పాల్గొన్నారు.

శ్రీ క్షిప్ర గణపతిగా భక్తులకు దర్శనమిచ్చిన గణపయ్య

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువు సమీపంలోని శ్రీ శక్తిపీఠంలో వెలసిన శ్రీ శక్తి గణపతి సోమవారం శ్రీ క్షిప్ర గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ శక్తిపీఠం వ్యవస్థాపకులు, కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి, మాతాజీ రమ్యానంద భారతీ శ్రీ శక్తి గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 11,116 మోదకములతో శ్రీ క్షిప్ర గణపతి హెూమం వైభవంగా నిర్వహించారు.

స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండల పరిధిలోని ఏటి వాకిలి పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులను సోమవారం రోజున తాసిల్దార్ రాము, టిడిపి నాయకులు మోహన్ రెడ్డి కార్డుదారులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి నాయకులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయడమే లక్ష్యంగా ఈ స్మార్ట్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిం దన్నారు. వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని డీలర్లు ఇచ్చే రేషన్ సరుకులు పొందాలని కోరుచున్నామన్నారు ఎలాంటి అవినీతి జరక్కుండా ఈ స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయన్నారు.

శ్రీవెంకటేశ్వరస్వామి నూతన ఆలయ కుంభాభిషేకంలో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం మదనంబేడు దళిత వాడలో నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కుంభా భిషేక మహెూత్సవాల్లో స్థానిక ఎమ్మె ల్యే కోనేటి ఆదిమూలం హాజర య్యారు.గత మూడు రోజులుగా వైభవ్వేతంగా నిర్వహి స్తున్న కుంభా భిషేక మహెూత్సవాలు సోమవారంతో ముగిసింది.ఈ నేపథ్యంలో చివరి రోజు ఎమ్మెల్యే ఆదిమూలం కుంభాభిషేక వేడుకల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే ఆదిమూలం ఆలయం వద్దకు చేరుకోగానే మంగళ వాయిద్యాలతో ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం హెూమమండపాన్ని సందర్శించి అక్కడ రుత్వికులు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆలయాలు సందర్శించి నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీవెంకటేశ్వరస్వామి వారికి పూజలు చేశారు.ఈ క్రమంలో రిత్వికుల బృందం హెూమగుండ కలశాలతో ఆలయ ప్రదర్శన అనంతరం గర్భాలయ ఆలయ శిఖరానికి చేరుకున్నారు.హెూమ కలస జలాలతో శిఖర అభిషేకం నిర్వహించి తదనంతరం మూలవిరాట్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని అభిషేకం నిర్వహించి సుగంధ భరిత పుష్పాలతో అలంకరించి అనంతరం మహా హారతి ఇచ్చారు. కుంభాభిషేకంలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.కాగా ఈ నూతన ఆలయ నిర్మాణానికి దాదాపు పది లక్షల రూపాయలు వెచ్చించారు. దాతల నుంచి విరాళాలు సేకరించిన సొమ్ముతో ఆలయాన్ని నిర్మించారు.అయితే ఎమ్మెల్యే ఆదిమూలం చొరవతో శ్రీవెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని టిటిడి వారు పంపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామ స్వామి,ఎంపీడీవో త్రివిక్రమ రావు, వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్, మండల పరిషత్ ఇంజనీర్ ఇబ్రహీంఖాన్,ఉపాధి ఏపీవో విజయ్ భాస్కర్,గ్రామ సర్పంచ్ శివరంజని వెంకటేష్,గ్రామస్తులు రాబర్ట్,ఆనందయ్య,రవి, అంబేద్కర్ మండలాధ్యక్షుడు రమణ,సభ్యులు అడ్వకేట్ రాజ,ఆలయ నిర్వా హకులు ధనరాజ్, మండకట్ట రవి,రోసు,దేవన్,రజిని భక్తులు పలు వురు పాల్గొన్నారు.

పెన్షన్ నగదును స్వాహా

సెక్రటరీపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని బండ్లపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయంలో పనిచేసే సెక్రటరీ శ్రీనివాసులు బండ్లపల్లి పెన్షన్ దారులకు సంబంధించిన ఆరు లక్షల 34 వేల రూపాయల నగదును పెన్షన్ దారులకు ఇవ్వకుండా తన సొంత ఖర్చులకు వాడుకుని స్వాహా చేయడంతో ఏ ఒక్క పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వకపోవడం జరిగింది దీనితోపెన్షన్ దారులు స్థానిక ఎంపీడీవో లీలా మాధవికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎంపీడీవో లీలా మాధవి విచారణ చేపట్టడం జరిగింది. విచారణలో నిజంగానే పెన్షన్ డబ్బులు సెక్రటరీ శ్రీనివాసులు స్వాహా చేసినట్లు నిర్ధారణ కావడంతో సెక్రటరీ శ్రీనివాసులు పై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి సెక్రటరీ శ్రీనివాసులు పై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. అర్హులైన పెన్షన్ దారులు అందరికీ పెన్షన్ మరలా ఇవ్వడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోనే కేఎం పురం నుండి పి.లేఖ్య పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కార్వేటి నగరంలోని వృద్ధాశ్ర మంలో తండ్రి పి.కృష్ణ చైతన్య, తల్లి పి.నీరజ, వారి ఆధ్వ ర్యంలో వృద్ధులకు అన్నదానం స్వీట్లు పంపిణీ చేశారు. ఇదే విధంగా ప్రతి ఏడాది వృద్ధు లకు అన్నదానం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో నానమ్మ కస్తూరి, వీరి కుటుంబ సభ్యులు, పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

కాణిపాకంలో వైభవంగా గ్రామోత్సవం

విశాలాంధ్ర-పూతలపట్టు: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఐదవ రోజున రాత్రి బంగారు పెద్ద శేష వాహన సేవ సందర్భంగా శ్రీ స్వామి వారిని కాణిపాకం పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఈవో రాజశేఖర్ రాజు, శేష వాహనం ఉభయదారులు పాల్గొన్నారు.

ఎంఆర్ పల్లిలో అన్నదానం

విశాలాంధ్ర-తిరుపతి: ఎంఆర్ పల్లి నందు శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టె హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ మన్నూరి సుగుణమ్మ పాల్గొనడం జరిగింది వారితోపాటు నగర అధ్యక్షులు చిన్న బాబు, టిడిపి నాయకులు మునిశేఖర్ రాయల్, బిరుదుల హనుమంత్ రెడ్డి వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన, అనుబంధ కమిటీల కార్యవర్గా లను ఎమ్మెల్యే సోమవారం పార్టీ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ కమిటీల్లో వీలైనంతమందికి స్థానం కల్పించామని. పదవులు రాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా రాష్ట్ర, జిల్లా స్థాయిలో పదవులు భర్తీ చేయాల్సి ఉందని, అందులో అవకాశం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం పదవులు పొందిన వారు. అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ప్రధానంగా సామాజిక మాధ్యమాల వేదికగా ప్రత్యర్థులు చేసే ఆరోపణలు, కుట్రలు, విమర్శలను గట్టిగా ఎదుర్కొని తిప్పి కొట్టాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రతి ఒక్కరు చురుగ్గా ఉండాలన్నారు. ప్రధానంగా తెలుగు యువత, ఐటిడిపి భాగాలు సోషల్ మీడియాలో క్రియాశీలంగా ఉండి ఎప్పటికప్పుడు విమర్శలను తిప్పి కొట్టడంతో పాటు, పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పదవులు పొందిన వారి పనితీరు సక్రమంగా లేని పక్షంలో ఆరు నెలల తర్వాత తిరిగి సమక్షిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రమశిక్షణకు మారుపేరని, అదే బాటలో అందరూ నడవాలన్నారు. సమావేశంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, సురేంద్ర కుమార్, పార్టీ పరిశీలకులు శ్రీధర్ వర్మ, రెడ్డప్ప, రాంప్రసాద్ రెడ్డి, గిరి నాయుడు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జిలు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

వేపగుంటలో పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి నియోజకవర్గ శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య సూచనలతో, వేపగుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ పుత్తూరు మండలం మహిళా అధ్యక్షురాలు మరియు కో-క్లస్టర్ ఇన్ఛార్జి కవిత గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్ నాయుడు బూత్ ఇన్ఛార్జి మాధవ ఐటీడీపీ ఉపాధ్యక్షులు బుజ్జి బాబు, నాయకులు కోటయ్య సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు రెండవ రోజు సోమవారం ప్రారంభమయ్యాయి. రెండవ రోజు మొదటి మ్యాచ్ గూడూరు మండలం, దక్కిలి మండలం మ్యాచ్ నీ మయారి శ్యామ్ యాదవ్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ప్రగతి సేవా సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, కొండూరు రామరాజు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అండగుండాల పాఠశాలకు లైబ్రరీ షెల్ఫ్ వితరణ

విశాలాంధ్ర-తడ: లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ వారి ఆధ్వర్యంలో తడ మండలంలోని అండగుండాల గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు లైబ్రరీ షెల్ఫ్‌ను సోమవారం అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు అప్పారావు జన్మదినం సందర్భముగా ఆయన సహకారంతో లైబ్రరీ షెల్ఫ్‌ను సూళ్లూరుపేట శివాలయం చైర్మన్ తాడిపత్రి ఆదినారాయణ చేతులు మీదుగా ప్రారంభించి పాఠశాల ప్రిన్సిపాల్ రఘు రామయ్యకు అందించారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్, విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన స్టడీ టైం పట్టలను కూడా లయన్స్ క్లబ్ వారు అందించడం జరిగింది. అప్పారావు చేత కేకు కట్ చేయించి అందరికి పంచిపెట్టారు, ఈ సందర్భముగా ఇటీవల శివాలయం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన లయన్స్ క్లబ్ సభ్యులు తాడిపత్రి ఆదినారాయణ రెడ్డిని లయన్స్ క్లబ్ సభ్యులంతా కలిసి సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లలిత, రీజియన్ సెక్రటరి డాక్టర్ ఆదిశేషారెడ్డితో పాటు లయన్ మెంబెర్స్ వసుంధర, లలితా రెడ్డి, హేమలత, మధుసూదన రెడ్డి, రాధాక్రిష్ణ రావు, మురళీధర్, హరి నారాయణ రెడ్డి, సురేష్, అంకుల రావు, శివకుమార్ మరియు టీచర్స్ ఉస్మాన్ బాషా, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థిక స్వావలంబన, ఆడిట్‌పై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని పానగల్‌లో గల రాస్ మహిళా వాణి కార్యాలయం ఆవరణలో సోమవారం రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల తో ఆర్థిక స్వావలంబన మరియు ఆడిట్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ ఆర్.శేఖర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ మహిళలందరికీ ఆర్థిక స్వావలంబన మరియు ఆడిట్ పై అవగాహన చాలా అవసరమని మామూలుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా అరుదుగా ఉంటాయన్నారు. అలాంటి ఈ కార్యక్రమాన్ని రాస్ ద్వారా నిర్వహించడం చాలా ఆనందాయకమని చెప్పారు. తమ కుటుంబాలను అభివృద్ధి పథంలో మహిళలు నడిపించడానికి ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అవకాశాలను, అప్పు మంజూరులో తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు డబ్బు వినియోగం క్రమశిక్షణ పై పాటించవలసిన కట్టుబాట్లను పద్ధతులను తెలిపారు. రాస్ పొదుపు సంఘాలలో జరుగు అన్ని నగదు లావాదేవీలకు సంబంధించి రాస్ ద్వారా ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించి సంఘం, సంఘానికి ఆడిట్ రిపోర్టులను ప్రత్యేకంగా అందించి సభ్యుల సంఘాల అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తూ ప్రభుత్వ సంస్థలకు దీటుగా పనిచేయడం అందరికీ మార్గదర్శకమని రాస్ సంస్థ యాజమాన్యాన్ని కొనియాడారు. తమ బ్యాంకు ద్వారా కూడా సంస్థకి కావలసిన పూర్తి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి బి.దివ్యసుధ, రాస్ మహిళా వాణి ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్లు సుబ్బారావు, వినోద్, ముఖేష్, మీనా, నాగలక్ష్మి, శబ్బ, విజయలక్ష్మి, పల్లవి, జ్యోత్స్న, జయలలిత, జయంతి, రాజేశ్వరి, గౌతమి, స్వరూప, సునీత, విజయలక్ష్మి, మౌనిక, సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని కెపి అగ్రహారం గ్రామంలో జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు టిడిపి నాయకుడు బీగాల రమేష్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అవ్వ తాతలకు ఉదయం తలుపు తట్టి ఒకటవ తేదీన పెన్షన్ అందించడం పట్ల అవ్వ తాతలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. 14 నెలలలో టిడిపి ప్రభుత్వ హయాంలో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి రెండు జరుగుతూ ప్రజలు సంతోషాన్న వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సీఎం గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ఉపాధ్యాయుల నియామకంపై డీఎస్సీ నిర్వహణపైసంతకం పెట్టారని దీంతో రాష్ట్రంలో 16347 ఉపాధ్యాయ పోస్టులు ఉపాధ్యాయ దినోత్సవం రోజున నియామకం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీంతో నిరుద్యోగులంతా తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. అందరి మన్ననలు పొందుతున్న ఏకైక సీఎంగా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.

అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేస్తాం: ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: అర్హులైన దివ్యాంగులందరికీ పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ప్రతిపక్షాలు పెన్షన్లు పూర్తిగా తొలగిస్తున్నామని అవాస్తవ ప్రచారాలు చేస్తున్నాయని వాటిని నమ్మవద్దని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని 16వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ హాజరయ్యారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలేరమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తిని ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా గెలిచిన వెంటనే పెన్షన్లను పెంచడం జరిగిందని గుర్తు చేశారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ రైతుకు ఆర్థిక సహాయం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్నాయని తెలిపారు. అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య శివకుమార్, సుమన్, పావని, ముని గిరీష్, రవీందర్ రెడ్డి, ప్రణీత్ యాదవ్, జహంగీర్, రహీం, ఇజ్రాయిల్, సురేంద్ర అమరయ్య నాయుడు పాల్గొన్నారు.

గణపతి హోమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం బేరివారిమండపం వద్ద బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గణపతి హోమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు పాల్గొన్నారు. ఈ సందనర్భంగా వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కోలా ఆనంద్, వారి మిత్ర బృందం ఎస్సీవీ నాయుడను ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోగినేని భాస్కర్ నాయుడు, సుదర్శన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ మురళీధర్ రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: వాతావరణంలో వస్తున్న మార్పులు కారణంగా సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి గిరిజనులకు వివరించారు. మండలంలోని గాజులు పెళ్లూరు పంచాయితీలో ఉన్న ఆది లక్ష్మయ్య గిరిజన (గొర్రె పూడి) కాలనీలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కాలనీలో సుమారు 25 కుటుంబాలు జ్వరాలతో బాధపడుతూ వారిని టిడిపి నాయకుడు భాస్కర్ యాదవ్ గుర్తించి వైద్యులకు సమాచారం అందించడంతో గిరిజనులకు వైద్య పరీక్షలు చేపట్టారు . డాక్టర్ మురళీధర్ రెడ్డి గిరిజనులకు అవగాహన కల్పించారు. కురుస్తున్న వర్షాలకు కచ్చితంగా సీజనల్ వ్యాధులు వస్తాయి, వాటి బారిన పడకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు, శుభ్రత లేని నీరు తాగడం,కలుషిత ఆహారం ద్వారా అధికంగా వ్యాధులు ప్రభలతాయన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి పాత టైర్లు, టబ్బులు, కొబ్బరి బొండాలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, వాటివల్ల మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాలు సోకుతాయన్నారు. తాగునీటి ట్యాంకులు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో, నీటి పరీక్షలు పంచాయితీకి అధికారులు చేపట్టాలన్నారు. విష జ్వరాలు బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. సంబంధిత నీటిపారు దల శాఖ అధికారులు డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రపరచాలన్నారు. ఈ శిబిరంలో రోగులకు మందులు అందించారు.

శాస్త్రోక్తంగా మృత్యుంజయునికి పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో కొలువై ఉన్న మృత్యుంజయస్వామికి సోమవారం సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి క్షీర, చందనతో పాటు వివిధ రకాల అభిషేకాలు చేశారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అదేవిధంగా విశేషంగా అలంకరించారు. పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం తిరుమల తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె. నాగరాజ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ప్రశాంత్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు పింక్ బస్ సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ముందస్తు నివారణ క్యాన్సర్ వ్యాధి లక్షణాలు గుర్తించడానికి పింక్ బస్ సేవలు గ్రామీణ ప్రజలు అవగాహన ద్వారా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో గ్రామాలలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతూ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు పింక్ బస్సులో మహిళలు పురుషులకు నోటికి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముక్క ద్వారా క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్వి కుమార్, ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కే నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టీవిడి ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్, పర్యవేక్షణలో జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ మెడికల్ అధికారి పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, సి.హెచ్.ఓ వెంకటేష్, ముని సుబ్బయ్య, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులుకు పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-చంద్రగిరి: వికలాంగులు, వితంతువులు, వృద్ధ్యాప్య పింఛన్లు తమ చేతుల మీదుగా పంపిణీ చేయటం ఆనందంగా ఉందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం నుండే మండలంలోని అన్ని పంచాయతీల్లో సచివాలయ సిబ్బంది తో కలిసి కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. శాసనసభ్యులు పులి వర్తి నాని ఆదేశాలతో ప్రతి క్లస్టర్లలో ఆ క్లస్టర్ ఇన్చార్జీలు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు కూడా అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు పొంది బోగస్ పింఛన్లను పొందడంతో ప్రభుత్వం విచారణ చేసి అనర్హులను గుర్తించిందన్నారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి ఒక్క పింఛను కూడా తొలగించకుండా అందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తున్నదని లబ్ధిదారులకు నాయకులు గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెలా ఒకటో తారీఖున లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులచే ఇంటి వద్దనే పంపిణి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు క్లస్టర్ ఇన్చార్జీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-రామకుప్పం: మండల వ్యాప్తంగా సోమవారం ఒకటవ తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంతో పాటు మండల పరిధిలోని కొంగన పల్లి , రాజుపేట, బైపరెడ్లపల్లి , విజలాపురం, ఎస్ గొల్లపల్లి, పల్లికుప్పం తదితర గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును లబ్ధిదారులకు అందజేశారు చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, సీతాపతి, మహ్మద్ రఫీ, సురేష్, శంకరప్ప, బాలు, సుబ్రి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణ పరిధిలోని 9, 10, 11, 12 వార్డులలో ఉన్న పెన్షన్ దారులకు సోమవారం టిడిపి మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం షామీర్ నేతృత్వంలో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ గత నెలలో ఈ వార్డు పరిధిలో ఎన్ని పెన్షన్ లో ఉంటే అన్ని పెన్షన్లు ఈ నెలలో కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు పెన్షన్లు తొలగించినారని విమర్శలు చేస్తున్నారు గాని ఏ ఒక్కరికి పెన్షన్ తొలగించలేదు అన్నాడు. పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ వైసిపి పార్టీ విమర్శలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప ప్రజలకు మేలు చేసే ఏ పని వైసిపి పార్టీ చేయదని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ దారులు తమకు వచ్చే పెన్షన్ సద్వినియోగం చేసుకొని జీవనం సాగించాలని కోరుతున్నామన్నారు. పెన్షన్ దారుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం కాబట్టి అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం తో పెన్షన్దారులపై మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశు ద్ధిని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇమ్రాన్ నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు మయూర్‌కు గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎంజీఎం గ్రూప్ డైరెక్టరు గుడ్లూరు మయూర్ కు భారత్ వర్చువల్ యూని వర్సిటీ వారు ఆదివారం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. గుడ్లూరు మయూర్ 15ఏళ్లుగా చేస్తున్న సామాజిక సేవ, హెల్త్ కేర్, కరోనా సమయంలో అందించిన సేవలు గుర్తించి వీరు గౌరవ డాక్టరేట్ అందించారు. బీహార్ రాజధాని పాట్నాలో భారత్ వర్చువల్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో బాలీవుడ్ నటుడు విందు ధార సింగ్, యూనివర్సిటీ ఛైర్మన్ డాక్టర్ కుమార్ రాజేష్ ఈ డాక్టరేట్ ను గుడ్లూరు మయూర్ కు అందజేశారు. ఈ సందర్భంగా గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ... తన తండ్రి గుడ్లూరు మల్లిఖార్జున నాయుడు ప్రోత్సాహం, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఎంజీఎం సిబ్బంది సహకారంతో తాను చేసిన ప్రజా సేవను గుర్తించి భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం చాలా గర్వాంగా ఉందని... ఇది మరింత బాధ్యత పెంచిందన్నారు. కాగా గౌరవ డాక్టరేట్ అందుకున్న గుడ్లూరు మయూర్ ను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

వినతులు స్వీకరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు డివిజన్ పరిధిలోని సమస్యలు వీలైనంత త్వరిత గతిన పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ రాఘ వేంద్ర మీనా తెలిపారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ప్రధానంగా భూ సమస్యలు, ఇంటి స్థలాలు మీద వినతులు స్వీకరించారు. త్వరిత గతిన సమస్యలను పరిష్కారిస్తామన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు డివిజన్ సమితి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలల మంజూరు చేయాలని సోమవారం ఉదయం 11 గంటలకు పుత్తూరు తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చంద్రబాబు ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తిరవి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే గత ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులను దుర్వినియోగం చేసి ప్రభుత్వ కార్యకలాపాలకు వాడుకొని భారం నిర్మాణ కార్మికులకు ఎటువంటి స్కీమ్స్ విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేసిందని రాష్ట్ర వ్యాప్తంగా 40 వేలకు పైగా పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారంలోకి వస్తే పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ భవన నిర్మాణ కార్మికులకు పట్టణంలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలు నిండితే పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఇసుకను ఉచితంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పుత్తూరు మండల కార్యదర్శి డి మహేష్, ఏఐటియుసి డివిజన్ అధ్యక్షులు గోపి, భవన నిర్మాణ కార్మికులు కైలాసం, యేసయ్యా, బాబు, శ్రీనివాసులు, చంద్ర, కన్నెమ్మ, పెరుమాలిశెట్టి, అమాలి కార్మికులు రమణ, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా నూతన పించన్లు పంపిణీ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలంలో సోమవారం సింగిల్ విండో చైర్ పర్సన్ కృష్ణమనేని సావిత్రి నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. పాకాలమండలం కావలి వారి పల్లెలోని మునిరత్నయ్య ఇటీవల చనిపోవడంతో ఆయన భార్య రోజులమ్మకు కొత్త పెన్షన్ మంజూరయింది. ఆమెకి మంజూరైన నూతన పెన్షన్ను సింగిల్ విండో చైర్ పర్సన్ సావిత్రి వారి ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ చెంగల్ రాయుడు, టిడిపి నాయకులు మహేష్ కుమార్, వేణుగోపాల్, ప్రభాకర్ నాయుడు తిమ్మయ్య, జగదీష్ కుమార్ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తడ: శనివారం సాయంత్రం శ్రీ సిటీ జీరో పాయింట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆదివారం రాత్రి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. తడ ఎస్ఐ కొండప్ప నాయుడు సమాచారం మేరకు సూళ్లూరుపేట మండలం అటకానతిప్ప గ్రామానికి చెందిన కార్తీక్ 38 తమిళనాడు ప్రాంతంలోని గుమ్మడిపూడిలో పవర్ ప్లాంట్ నందు పనిచేస్తున్నాడని విధులకు వెళ్లేందుకు తన మోటార్ సైకిల్ పై శనివారం సాయంత్రం వెలుతుండగా శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కార్తీక్కు తీవ్ర గాయాలు కావడంతో అతనిని సూళ్లూరుపేట ప్రభుత్వాసు పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం చెన్నై స్టాన్లీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో కలకలం

పురుగుల మందు తాగి వచ్చిన మహిళ స్పృహ తప్పి ఆసుపత్రికి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహిస్తున్న సమయంలో ఒక ఘటన కలకలాన్ని రేపింది. పిజిఆర్ఎస్ కు వచ్చిన ఓ మహిళ అకస్మాత్తుగా పురుగుల మందు తాగి స్పృహ తప్పింది. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తిరుపతి, యాదవ కాలనీలో నివసిస్తున్న ఇందు అనే మహిళ, తన కుటుంబ సభ్యుల వేధింపుల కారణంగా తీవ్ర ఆవేదనకు గురైనట్లు సమాచారం. పలుమార్లు కలెక్టరేట్‌కు వచ్చి ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆరోపించింది. తాను చెప్పిన బాధను ఎవరూ వినిపించుకోలేదని మానసిక వేదనతో ఈ ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలుస్తోంది. స్పృహ కోల్పోయిన ఆ మహిళను అక్కడే ఉన్న సిబ్బంది వెంటనే రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కలెక్టరేట్ అధికారులు విచారణ ప్రారంభించారు. మహిళ ఆత్మహత్యాయ త్నానికి గల కారణాలు, ఆమె చేసిన ఫిర్యాదులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలను సేకరిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు తరచూ పునరావృతం కావడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. సమస్యలు పరిష్కరించుకునేందుకు అధికారులను ఆశ్రయించిన మహిళ చివరికి ఆత్మహత్యాయత్నానికి దిగడం, వ్యవస్థపై నమ్మకం తగ్గిపోతుందనే ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

సీఎం చంద్రబాబు తోనే రాష్ట్రంలో సుపరిపాలన

విశాలాంధ్ర-గూడూరు: సీఎం చంద్రబాబు తోనే రాష్ట్రంలో సుపరిపాలన అని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం చంద్రబాబు నాయుడు పొందు తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్న లబ్ధిదారునికి రెండు నెలల పెన్షన్లు ఒకేసారి అందజేయడం జరిగింద న్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సిఎం చంద్ర బాబు నాయుడు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. నూతనంగా డయాలసిస్ పేషంట్ పనబాక చెంచయ్యకి మంజూరైన పది వేల రూపాయల నూతన పెన్షన్ ను అందచేశారు. ఈ కార్యక్రమంలో 24 సొసైటీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు యరమాపు హేమ కుమార్ రెడ్డి, అల్లం కృష్ణయ్య, కటికాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం పెద్దరామాపురం గ్రామ పంచాయతీ వెంకట్రా మాపురం-చిగరపల్లి రోడ్డు మార్గంలో మార్గ మధ్యంలో కల్వర్టు 2021 లో కురిసిన భారీ వర్షాలకు మరమ్మతులకు గురైంది. దీంతోఈ దారిలో ప్రయాణించే రైతులు, వాహనదారులు, ప్రయాణికులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరమ్మతులకు గురైన కల్వర్టును పరిశీలించారు. త్వరలోనే నూతన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతనేని బాలాజీ, ఉమాపతి, మోహన్ కృష్ణ, సతీష్, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో యువకుడు మృతి

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడ కండ్రిగ కోనేటి మిట్ట సమీపంలో పాము కాటుకు గురై యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసు కుంది. బాధితుల సమాచారం మేరకు తమిళనాడులోని పాండిచ్చేరి చెందిన జావిద్ (27) తడకండ్రలోని ఓ చికెన్ షాప్ లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడని. ఆదివారం రాత్రి చికెన్ షాప్ యజమాని ఇంటి వద్ద నిద్రిస్తుండగా నూనె కట్టడ పాము కాటేయడంతో మృతి చెందాడని దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో తడ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో నూతనంగా నిర్మిస్తున్న టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం పరిశీలించారు. స్థానిక నేతలతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఒక్కో మండలానికి 30 లక్షలు మంజూరు అయిందన్నారు. ప్రత్యేకంగా సత్యవేడు మండలానికి 50 లక్షలు కేటాయించారన్నారు. అలాగే వరదయ్యపాలెం, కెవిబిపురం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలకు సంబంధించి 24 పంచాయతీ భవనా లకు నిధులు మంజూరైనట్టు ఆయన పేర్కొన్నారు. మరమ్మతుకు గురైన సత్యవేడు డిగ్రీ కళాశాల భవనాన్ని పూర్తిస్థాయిలో బాగు చేయడానికి అవసరమైన నిధులు విడుదలకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభ మైందన్నారు. కాగా టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులకు దాదాపు రెండు కోట్ల రూపాయలు తిరుపతి తిరుమల దేవస్థానం మంజూరు చేసింది. అయితే ఈ నిర్మాణ పనులకు గతంలో శిలాఫలక ఆవిష్కరణ, భూమి పూజ చేసిన స్థల వివాదంతో ప్రారంభం కాలేదు. గత రెండేళ్లుగా టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులు సంబంధించి అనేక ఒడిదుడుకులు ఎదురయ్యాయి. అయితే ఎట్టకేలకు అన్ని బాల అరిష్టాలు దాటి టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులు ప్రారంభం కావడం స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎంఈఓ రవి, అంబేద్కర్ మండల అధ్యక్షుడు రమణ, సభ్యులు అడ్వకేట్ రాజ పాల్గొన్నారు.

చిరు వ్యాపారంతో స్వయం ఉపాధి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చిరువ్యాపారంతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త దివ్యసుధ చెప్పారు. తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), చిత్తూరు వారి సహకారంతో సోమవారం శ్రీకాళహస్తి మండలంలో చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దివ్యసుధ మాట్లాడుతూ... జిల్లాలో గత 32ఏళ్ళ గా కేవీకే చిరు ధాన్యాలతో ఆధారిత ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చన్నారు. వాటిని చిరు వ్యాపారం చేసుకుంటే మహిళలు స్వయం ఉపాధిని పొందవచ్చన్నారు. మనకు అందుబాటులో ఉన్న సహజ వనరులు, వ్యవసాయ ఉత్పత్తులతో ఉప ఉత్పత్తులు తయారు చేసి మార్కెటింగ్ చేసుకుంటే ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయన్నారు. సాధారణంగా దొరికే కాయకూరలుతో పచ్చళ్ళు... పండ్లతో శీతల పానీయాలు తయారు చేసుకుని మార్కెటింగ్ చేసుకుంటే స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. పుట్టగొడుగులతో కూడా మంచి ఆదాయం ఉంటుందన్నారు. వీటిపై రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని మహిళా రైతులు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లవచ్చన్నారు. కార్యక్రమంలో రాస్ మహిళా వాణి ప్రాజెక్ట్ ఆఫీసరు జి.వెంకటేష్, సిబ్బంది, రాస్ మహిళా పొదుపు సంఘాల రైతులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం పుత్తూరు రూరల్ మండలం, తొరూరు పంచాయతీ పైడిపలిలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జ్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య హాజరై, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అరవ బాలాజీ, హేమంత్ కుమార్, జేసీబీ చిన్నా, మునేశ్వర్లు, విజయ్ పాల్గొన్నారు.

నాలుగు సార్లు సీఎంగా చంద్రబాబు పాలన భేష్

30 ఏళ్ల చంద్రబాబు రాజకీయాలపై ఎమ్మెల్యే అమర్ ప్రశంస

విశాలాంధ్ర-పలమనేరు: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి ఆదివారానికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి విజన్ నాయకులుగా రాణించారని గుర్తు చేశారు. మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎంగా 30కి పైగా కీలకమైన పథకాలు మరియు కార్యక్రమాలతో ఎన్నో సంస్కరణలను ఆయన తీసుకొచ్చారన్నారు. దేశంలోనే సంచలనంగా మారిన ప్రజల వద్దకు పాలన, ప్రజలను భాగస్వామ్యం చేసే జన్మభూమి కార్యక్రమం, ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, దీపం, ఆదరణ పథకం, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, ఐటీ కి ప్రాధాన్యత హైటెక్ సిటీ నిర్మాణం, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, నదుల అనుసంధానం ఇలా చాలా కార్యక్రమాలను తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా తన పాలనలో తెలుగువారి అభివృద్ధికి ఎనలేని కృషిచేసి దేశ రాజకీయాలలోనే తనకంటూ ఓ చెరగని ముద్రను వేసుకున్నారని కొనియాడారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గొప్ప దార్శనీకత ఉన్న ఆయన నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో తాము సుదీర్ఘకాలం ఆయనతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

మట్టితరలింపుకు అనుమతులు ఇవ్వలేదు

సత్యనారాయణ డీడీ మైన్స్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: శ్రీరంగరాజపురం మండలంలోని 52 కాన్నికాపురం రెవెన్యూ లెక్కదాఖలాలలో సర్వే నంబర్ 109 లో మట్టి తరలింపు కు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని మైన్స్ డీడీ సత్యనారాయణ స్పష్టం చేశారు. గత నాలుగు రోజుల క్రితం మట్టి తరలింపు చేస్తున్న క్రమంలో స్థానిక తహశీల్దార్ లోకనాధ పిళ్లై 17 టిప్పర్లు,3 హిటాచీలు అదుపులోకి తీసుకున్న విషయం విదితమే.ఈ నేపథ్యంలో మైన్స్ డీడీ మాట్లాడుతూ ఎస్సార్ పురం తహసిల్దార్ సదరు సర్వే నంబర్ లో మట్టి తరలింపుకు సిఫార్స్ చేసి మా డిపార్ట్మెంట్ కు పంపారని అన్నారు. అయితే మైన్స్ నుంచి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. రాయల్టీ చెల్లింపులు చేస్తే ఎవరికైనా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం తహసిల్దార్ అదుపులో ఉన్న హిటాచీలు, టిప్పర్ వాహనాలకు పెనాల్టీ వేయడం జరుగుతుందన్నారు. అలాగే అనుమతులు లేకుండా తరలించిన మట్టి క్యూబిల్ మీటర్ ల కొలతలు బట్టి రికవరీ చర్యలు తీసుకుంటామని వివరించారు. క్షేత్రస్థాయిలో వివరాలు అన్నీ స్థానిక తహసీల్దార్ నివేదికల ఆధారంగా పరిశీలించి తగుచర్యలు ఉంటాయన్నారు.

మండల కురుబ సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-వి. కోట: మండల కురబ కుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగభూషణం ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణంలో జరిగిన సమావేశంలో మండల కురబ కుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దొడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎమ్.సి. కృష్ణప్ప గౌడు, ఉపాధ్యక్షులుగా యాలకల్లు గ్రామానికి చెందిన శంకరప్ప గౌడు, ప్రధాన కార్యదర్శిగా కమ్మేపల్లికి చెందిన సి. అమర్ గౌడ్, కోశాధికారిగా బెల్లకుంట కు చెందిన కె.అమర్నాథ్ గౌడ్, గౌరవాధ్యక్షులుగా బి. సి. పల్లి కి చెందిన చిన్న జయప్ప గౌడు, చింతమాకులపల్లి కి చెందిన రాధాకృష్ణ గౌడ్ లను మండల యూత్ అధ్యక్షులుగా వెంకటేపల్లి కి చెందిన సురేష్ లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కురబ సంఘ నాయకులు విశ్వనాథ్ గౌడ్, బలరాం గౌడు, జయరామే గౌడు, ఈశ్వర్ గౌడు, మూర్తి గౌడు, ఉమాపతి గౌడు, బాలకృష్ణ గౌడు తదితరులు పాల్గొన్నారు.

దామోదరం మృతదేహానికి మానవ హక్కుల నాయకులు నివాళి

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణానికి చెందిన కొడవలి దామోదరం మృతి చెందిన విషయం తెలుసుకున్న జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ బృందం సోమవారం హుటాహుటిన గుడియాత్తం రోడ్ సమీపంలో ఉన్న మిషన్ స్కూల్ వద్ద ఉంచిన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తమ సంస్థ అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, పార్థసారథి,మణి మాట్లాడుతూ మృతుడు దామోదరం కొంతకాలము నుండి తమ సంస్థ కు, దగ్గరగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన కార్యక్రమాల్లో నిస్వార్థముతో చురుగ్గా పాల్గొనేవాడని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కార దిశగా టీం చేసే నిర్ణయాల్లో దామోదరం పాల్గొని తన వంతు సలహాలు ఇచ్చే వారిని గుర్తు చేశారు. ఆయన లేని లోటు సంస్థకు తీరని లోటని, మృతి చెందిన విషయం తెలియగానే తమ బృందం దిగ్భ్రాంతికి గురయ్యామని పేర్కొన్నారు. దామోదరం రెవిన్యూ సమస్యలు, చట్టాల పైన మంచిపట్టున్న వ్యక్తిని ఆయన అకాల మృతి చెందడం మా అందరిని బాధించిందని తెలిపారు. పాల్గొన్న వారిలో సాంబశివ, ప్రచార కార్యదర్శి నారాయణ శెట్టి, శివన్న, ఆనంద, అమానుల్లా, సూర శ్రీనివాసులు, సూర వెంకటేష్, మునస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-రామకుప్పం: మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం వద్ద నుండి మిట్టపల్లి గ్రామంవరకు తారు రోడ్డు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి లు సోమవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు వాహన దారులు రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంఎల్సీ మరియు ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రోడ్డు నిర్మాణ పనులకు గాను వెంటనే స్పందించి సంభందిత అధికారులతో మాట్లాడి సుమారు కోటి నలభై లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు సోమవారోత్సవాలు ప్రారంభం కావడంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలు వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ సర్పంచ్ లు సీతాపతి, మహమ్మద్ రఫీ, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ , సురేష్, శంకరప్ప, మంజునాథ్, సుబ్రి, బాలు, దితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘ రోగాలతో ఇబ్బందులు పడుతున్న వారు గౌరవప్రదంగా జీవించడానికి ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. సోమవారం సత్యవేడు మండలం మదనంబేడు దళితవాడలో ఎంపీడీవో త్రివిక్రమరావు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ ప్రకాష్ పర్యవేక్షణలో పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదిమూలం పింఛన్ల సొమ్మును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అంతకుమునుపు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామస్వామి, ఎంఈఓ రవి, వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్, మండల పరిషత్ ఇంజనీర్ ఇబ్రహీంఖాన్, ఉపాధి ఏపీవో విజయ్ భాస్కర్, గ్రామ సర్పంచ్ శివరంజని వెంకటేష్, గ్రామస్తులు రాబర్ట్, ఆనందయ్య, రవి, అంబేద్కర్ మండలాధ్యక్షుడు రమణ, సభ్యులు అడ్వకేట్ రాజ, సచివాలయ సర్వేయర్ రూప్ చంద్, ప్రసాద్, యామిని, రోహిత్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ పనులు పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న సెంట్రలైజడ్ పనులను సోమవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఆలయంలో రాహుకేతు పూజలు ఐదు కౌంటర్లలో, ఆర్జిత సేవలు మరో కౌంటర్ ఇలా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆలయంలో అధునాతన సాంకేతిక పద్ధతిలో సెంట్రలైజ్ సిస్టమ్‌ను తీసుకువచ్చేందుకు కృషి చేశారు. అన్ని విభాగాలను ఒకే చోట ఏర్పాటు చేసేందుకు రెండవ గేటు వద్ద నిర్మాణాలు చేపట్టారు. వాటిని శనివారం ఎమ్మెల్యే పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్, నాయకులు చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు పాల్గొన్నారు.

చిత్తూరు నగర టిడిపి అధ్యక్షులుగా నరేష్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన, అనుబంధ కమిటీల కార్యవర్గాలను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోమవారం పార్టీ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ప్రకటించారు. చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో. పార్టీ సీనియర్ నాయకులు, ఇతర కమిటీ సభ్యుల చర్చల అనంతరం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల, చిత్తూరు రూరల్ మండలం, చిత్తూరు నగర పాలక తెదేపా ప్రధాన, అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ప్రకటించారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్ వర్మ, రెడ్డప్ప, గిరినాయుడు హాజరయ్యారు. గుడిపాల మండల అధ్యక్షుడిగా సుబ్బానాయుడు, ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం, ఇతర కమిటీ సభ్యులను ప్రకటించారు. గుడిపాల మండలానికి సంబంధించి మరో ఎనిమిది అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. చిత్తూరు రూరల్ మండల అధ్యక్షుడిగా రఘు, ప్రధాన కార్యదర్శిగా స్వామినాథన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిత్త రూరల్ సంబంధించి మరో 11 అనుబంధ కమిటీలను ప్రకటించారు. చిత్తూరు నగరపాలక సంస్థ తెదేపా అధ్యక్షుడుగా నరేష్, ఉపాధ్యక్షులుగా వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పచ్చయ్యప్ప, యువత అధ్యక్షుడిగా గోకుల్, తెలుగు మహిళా అధ్యక్షులుగా నళినీ తీరుకుమరన్, మరో ఏడు అనుబంధ కమిటీలను ప్రకటించారు.

రైతులకు అవస్థలు మిగిల్చిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-వి. కోట: మండలంలోని గోనుమాకు లపల్లిలో సోమవారం పలమనేరు మాజీ ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీలో రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో "క్యూర్ కోడ్ పోస్టర్" ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలకు తోడుగా ఉండేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం పలమనేరు నియోజకవర్గంలో సుమారు 88 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కావల్సిన ప్రతి అవసరాన్నీ ఆర్బీకేల ద్వారా పల్లెల్లోనే విశేష సేవలందించినట్లు పేర్కొన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ జి.శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 2024 సంవత్సరానికి గాను రైతన్నలందరికీ అన్నదాత సుఖీభవ ఎగనామం పెట్టడమే కాక.. ఈ పర్యాయం ఏడువేలమంది రైతులకు అన్నదాత సుఖీభవ ఎగ్గొట్టారన్నారు. ప్రతి కార్యకర్త ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు కె.యువరాజ్, వైస్ ఎంపీపీ డా. ఏ.కే.తమీమ్ ఖాన్, స్థానిక నేతలతో పాటు అమర్నాథ్, ఇంద్రేష్, వైఎస్ఆర్సిపి కి చెందిన వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సకాలంలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో సకాలంలో అభివృద్ధి పనులను ప్పటికపుడు చేయాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణంలోని పంచాయతీరాజ్ అతిధిగృహంలో పట్టణంలోని అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సూచించారు. అలాగే పట్టణంలో కొత్త డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణంపై చర్చించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భవానీశంకర్, టీడీపీ నాయకులు విజయకుమార్, చెంచయ్యనాయుడు, మునిరాజానాయుడు, ధనంజయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారులకు సకాలంలో పరిష్కారం చూపాలి

పిజిఆర్ఎస్ కు 195 అర్జీలు - విభిన్న ప్రతిభా వంతురాలికి ట్రై సైకిల్ అందించిన జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపా లని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విభిన్న ప్రతిభావం తురాలైన కురవ కాలువ, పాపనాయుడు పేటకి చెందిన ఎస్సి షాజహాన్ కుటుంబ సభ్యులతో కలిసి గ్రీవెన్స్ నందు ట్రై సైకిల్ ని అందించాలని జాయింట్ కలెక్టర్‌కి అర్జీని సమర్పించుకోగా తక్షణమే స్పందించి అప్పటికప్పుడే విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ ద్వారా సుమారు 12 వేల రూపాయలు విలువగల ట్రై సైకిల్ ను విభిన్న ప్రతిభావంతురాలైన ఎస్సి షాజహాన్ కు కుటుంబ సభ్యులు సమక్ష్యంలో అందజేశారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీతో పాటు డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, రోజ్ మాండ్, సుధారాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -108, పంచాయతీ రాజ్ -14, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -06, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -11, పోలీసు శాఖ -8, స్కూల్ ఎడ్యుకేషన్ -2,రూరల్ పావర్టి -11, విద్యుత్ శాఖ-4, ఎండోమెంట్ -2, పౌరసరఫరాల శాఖ -7,ఎన్టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ -1, ఫ్యామిలీ వెల్ఫేర్ -3, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -3, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ -1, హౌసింగ్ -1, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -2, సమగ్ర శిక్ష అభియాన్ -2, ఎక్సైజ్ శాఖ -1, మైనార్టీ వెల్ఫేర్ -1, బి.సి. కార్పొరేషన్ -1, కో అపరేటివ్ కో ఆపరేటివ్ సొసైటీ -1, మత్స్య శాఖ -1, ఏపి షెడ్యూల్ ట్రైబ్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ -2, ఏపిఎస్ ఆర్టిసి -1, ఏపిఎస్ డబ్ల్యుఆర్ఐఈఎస్ -1 వెరసి మొత్తం 195 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకుసంబందించిన జిల్లా అధికారులను జిల్లాజాయింట్‌కలెక్టర్ ఆదేశించారు.

అపోలో విద్యార్థులకు

అంతర్జాతీయ స్థాయి అవకాశాలు

అధ్యాయ్-2025లో వీసీ డా. హెచ్. వినోద్ భట్

విశాలాంధ్ర -చిత్తూరు : ది అపోలో యూనివర్శిటీలో యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్, యుకే భాగస్వామ్యంతో నిర్వహించే కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రాంలో తాజాగా ప్రవేశం పొందిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం అధ్యాయ్ 2025 సోమవారం డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అపోలో యూనివర్శిటీ ప్రతిష్టాత్మకమైన యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్, యుకేతో కలిసి విద్యార్థులకు గ్లోబల్ స్థాయి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రెండు సంవత్సరాలు ఇక్కడ, మిగిలిన చదువు యుకేలోని యూనివర్శిటీ ఆఫ్ లెస్టర్ లో పూర్తి చేయనున్న సిఎస్ డిగ్రీ ప్రోగ్రాం విద్యార్థులకు ప్రపంచ స్థాయి బోధన, అభ్యాసం, పరిశోధన వాతావరణం అనుభవించే అరుదైన అవకాశం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రోగ్రాముల ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ విద్యార్థి-అధ్యాపక మార్పిడి, పరిశోధన, గ్లోబల్ సర్టిఫికేషన్ లో పాల్గొని, దేశీయంగానే కాక అంతర్జాతీయ స్థాయిలో విస్తృతమైన కెరీర్ అవకాశాలను సొంతం చేసుకోగలుగుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ రామయ్య ఇటుమల్ల, అకడమిక్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వివేకానందన్, ఇంటర్నేషనల్ ఆఫైర్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కీర్తన థాంకచాన్, డాక్టర్ హిమబిందు, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతిని ప్రశాంత నగరంగా ఉంచుదాం

గంజాయి రహిత ప్రాంతంగా కాపాడుకుందాం : వామపక్ష పార్టీల నేతలు పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగరంలో రోజురోజుకు శాంతి భద్రతలకు క్షీణిస్తున్నా యని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తిరుపతిని ప్రశాంత నగరంగా ఉంచుకోవడానికి ప్రజలంతా ఒక్కటవాలని సిపిఐ ,సిపిఎం ,సిపిఐ (ఎం ఎల్) డెమోక్రసీ పార్టీ నేతలు వి.నాగరాజు ,చిన్నం పెంచలయ్య,కె హరికృష్ణ పిలుపునిచ్చారు సోమవారం యశోద నగర్ లోని సిపిఎం కార్యాల యంలో వారు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తిరుపతి నగరం ఎంతో ప్రాచుర్యం కలిగిన ఆధ్యాత్మిక నగరం విద్యా నగరం యాత్ర నగరంగా పేరున్నా రోజు రోజుకి రౌడీలు గుండాలతో తిరుపతి నగరం ఒక భయానక వాతావరణం ఏర్పడుతున్నదని ప్రజలు తీవ్ర ఆందోళ నకు గురవుతున్నారని వారు ఆవేదన చెందారు . ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు రౌడీల కు గుండాలకు వంత పాడుతూ వత్తాసు పలుకుతూ ప్రజలను భక్షిస్తున్నారని వారు అన్నారు. పేరుకే ఆధ్యాత్మిక నగరమే కానీ నగరం మొత్తం నేరగాళ్ల తో నిండిపోయి నేరగాళ్ళ అడ్డగా ఉంటున్నదని అం దులో భాగంగానే విచ్చలవిడిగా గంజాయి ,కొకైన్ , హేరాయిన్ లాంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా అమ్ముకుంటూ యువతను పెడదారి పట్టిస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. గంజాయి మత్తులో శనివారం రాత్రి ఒక యువ కుడు హత్యకు గురైనాడని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు . తిరుపతి చుట్టుపక్కల భూమి విలువ పెరిగి పోతుండడం తో భూ కబ్జాలు విపరీతంగా పెరగడం రాత్రికి రాత్రే షెడ్లు నిర్మించడం అడ్డొచ్చిన భూ యజమానులను దౌర్జన్యంగా దాడులు చేయడం మామూలుగా మారిపోతున్నదని వారన్నారు ఈ విషయాలన్నీ పోలీసులకు తెలిసినా చూసి చూడనట్టు పట్టినట్టు వ్యవహ రించడం తిరుపతి ప్రశాంతతకు భంగం కలిగే విధంగా ఉండబోతున్నదని అన్నారు. అధికార పార్టీ రాజకీయ నాయకుల కనుసన్నల్లో రౌడీలు గుండాలు విచ్చలవిడిగా దాడులు చేస్తూ గంజాయి మత్తులో తిరుపతిని శాంతి భద్రతలకు దూరం చేస్తున్నారని తక్షణమే ప్రజల ంతా తిరుపతిని కాపాడుకోవలసిన తరుణం ఏర్పడిందని అందుకోసమే వామ పక్ష పార్టీలు చేస్తున్న పోరాటానికి తిరుపతి ప్రజలు, మేధావులు, ప్రజాస్వామి కవాదులు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కరపత్రాల విడుదల కార్యక్ర మంలో సిపిఐ నగర కార్యదర్శి జె.విశ్వనాథ్ కే.రాధాకృష్ణ ఎం.డి.రవిశివ ఆర్ బలరాం సిపిఎం నగర్ కార్యదర్శి వేణుగోపాల్ బుజ్జి సుబ్రహ్మణ్యం సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి పి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధునికి ముక్కంటి పట్టు వస్త్రాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి/పూతలపటు: కాణిపాకంలో వెలసిన వరసిద్ధ వినాయకస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం తరపున సోమవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీసమేతంగా ఈ పట్టు వస్త్రాలు తీసుకువచ్చారు. వీరికి పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, కాణిపాక ఆలయ ఈవో పెంచలకిషోర్ మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతో సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ముక్కంటి ఆలయం తరపున తెచ్చిన పట్టు వస్త్రాలను వేదపండితులు స్వీకరించారు. అనంతరం ఆలయ ఈవో పెంచల కిషోర్ వీరికి స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, ముక్కంటి ఆలయఈవోటి.బాపిరెడ్డి,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సాయిధ దళాల యాత్రకు..

ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర - చిత్తూరు : శాంతి, ఐక్యత సోదరభావం అనే సందేశాన్ని ముందుకు తీసుకెళ్తూ చిత్తూరు జిల్లా నుండి కర్ణాటకకు తమ ప్రయాణాన్ని కొనసాగించుచున్నామని సాయుధ దళాల కన్వీనర్‌రాహుల్ పాటిల్ తెలిపారు. సోమవారం స్థానిక ట్రై-నేషన్ ట్రై-సర్వీసెస్ లార్డ్ బుద్ధ మోటార్ సైకిల్ యాత్రను చిత్తూరులోని కాణిపాకం బైపాస్ రోడ్ సర్కిల్ ఎంట్రీ పాయింట్ బ్యాన్స్ హోటల్ వద్ద ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల కన్వీనర్ రాహుల్ పాటిల్ మాట్లాడుతూ ఏడు రాష్ట్రాలను దాటి వెళుతున్న అద్భుతమైన అంతర్జాతీయ యాత్రకు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణం మని పేర్కొన్నారు. ఇది దేశాల మధ్య స్నేహానికి వారధి, మన బౌద్ధవారసత్వాన్ని గుర్తుచేసుకునే ప్రయాణం శాంతి స్ఫూర్తిని శక్తితో మోసుకెళ్ళే సాయుధ దళాలకు నివాళి అని తెలిపారు. అనంతరం యాత్రకు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి గౌరి, స్పోర్ట్స్ అథారిటీ అధికారి బాలాజీ, జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రాఘవులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.